క్లుప్తంగా

ఘనంగా ఈయూ ఆవిర్భావ దినోత్సవం



కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీ ఆవరణలో మంగళవారం ఎంప్లాయీస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. యూనియన్ మహిళా నాయకురాలు రామలక్ష్మమ్మ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పలువురు వక్తలు యూనియన్ సాధించిన విజయాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నబీరసూల్, రీజినల్ నాయకులు జీవైపీ రావ్, ఆర్ఎస్ రెడ్డి, డిపో కార్యదర్శి శంకరప్ప, జీసీఎస్ నాయుడు, అనిల్, పీఈ ఖాన్‌తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ఎంప్లాయీస్ యూనియన్ ధ్యేయమని డిపో సీనియర్ నాయకులు శ్రీరాములు, జీపీ రెడ్డి, ఏడీసీ మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు కేబీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో మంగళవారం ఆ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. యూనియన్ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి



రక్తదానం చేసిన యువతకు ఓఆర్ఎస్ అందిస్తున్న విశాల ఫెర్రర్

ఓడీ చెరువు: ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ విశాల ఫెర్రర్ అన్నారు. కొండకరమర్ల గ్రామంలో లైఫ్‌లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. రక్తదానం చేసిన 60 మంది యువకులకు ఓఆర్ఎస్ ఇచ్చి అభినందించారు. అనంతరం లైఫ్‌లైన్ ఫౌండేషన్ టీం సభ్యులకు మొమెంటోలు అందజేశారు. నిర్వాహకులు అబూబకర్ సిద్దిక్, మనోహర్ పాల్గొన్నారు.

దుర్గమ్మకు బోనాలు



బోనాలు తీసుకొస్తున్న మహిళలు

ధర్మవరం అర్బన్: పట్టణంలో కొలువైన దుర్గమ్మ తల్లికి భక్తులు మంగళవారం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. రాజేంద్రనగర్, మారుతీనగర్, దుర్గానగర్, శ్రీనివాసనగర్, నేసేపేట వార్డులనుంచి మహిళలు తలపై బోనాలు పెట్టుకుని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. సాలే వీధిలో పెద్దమ్మతల్లి మూలవిరాట్‌ను అర్చకులు వెంకటేష్ ప్రత్యేక ఆభరణాలు, పట్టువస్త్రాలతో అలంకరించారు.

నేడు 'జగనన్న సురక్ష' శిబిరం

బత్తలపల్లి: అప్రాచెరువు గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ సౌజన్యకుమారి తెలిపారు.

రేపు వెంకటాంపల్లిలో...

చెన్నేకొత్తపల్లి: వెంకటంపల్లి గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గంగావతి ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే గ్రామసభలో అర్జీలు అందజేయాలన్నారు.

నేడు 'గడప గడపకూ....

నల్లమాడ: రెడ్డిపల్లి సచివాలయ పరిధిలోని శీకివారిపల్లి, బాపనకుంట, నీరాలవంక తండా, ఆర్.రామాపురం గ్రామాల్లో బుధవారం ఉదయం 7–30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలియజేశాయి. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందుకున్న వారితో డాక్టర్ బత్తల హరిప్రసాద్

తనకల్లు: మండల పరిధిలోని బత్తినవారిపల్లికి చెందిన విద్యార్థులు హేమ, జశ్వంత్‌ల ఉన్నత చదువుల కోసం వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ మంగళవారం రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. బీసీ సంఘం నాయకులు సంపంగి గోవర్ధన్, ఏసురత్నం పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై నిరసన వెల్లువ

- దిష్టిబొమ్మల దహనం
- పవన్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదులు



ధర్మవరం పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

బత్తలపల్లి: ఏలూరు బహిరంగ సభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలపై నిరసన వెల్లువెత్తింది. వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు రోడ్లపైకి చేరుకొని పవన్ కళ్యాణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దత్తపుత్రుడు.. ప్యాకేజీ స్టార్ పవన్‌కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మంగళవారం బత్తలపల్లిలో నిరసన ర్యాలీలు నిర్వహించి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. శివాలయం వద్ద నుంచి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కమతం ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, మండలంలోని వలంటీర్లు పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మతో ర్యాలీగా నాలుగు రోడ్ల కూడలికి చేరుకున్నారు. అక్కడ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేసిన ఘనత వలంటీర్లదేనని తెలిపారు. పవన్‌కళ్యాణ్ తక్షణం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సర్పంచు అక్కిం దామోదర్, ఎంపీటీసీ మెంబర్ తప్పట ఆంజనేయులు, నాయకులు గోట్లూరు నరసింహారెడ్డి, లింగమయ్య, ఈశ్వరయ్య, ఈశ్వర్‌రెడ్డి, సంద్రా రామకృష్ణ, కుళ్లాయిరెడ్డి, ఈడిగ కృష్ణా, కుమ్మర వెంకటరమణ, పెదయ్య పాల్గొన్నారు.

తాడిమర్రి: పవన్ కళ్యాణ్ మతి భ్రమించే వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. పవన్ వాఖ్యలు నిరసిస్తూ మండల కేంద్రంలో మంగళవారం ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి అధ్యక్షతన వాలంటీర్లు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాసేవ చేస్తున్న వలంటీర్లను పవన్ విమర్శించడం హేయమైన చర్య అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడానికి అనునిత్యం పాటు పడుతున్న వలంటీర్లు మహిళలను అక్రమ రవాణా చేస్తున్నారనడం దుర్మార్గమన్నారు. అంతకు ముందు పవన్ దిష్టిబొమ్మకు చెప్పుల దండవేసి ఊరేగించి దహనం చేశారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, బండారు పెద్దబిలేసు, మదమంచి మల్లికార్జున నాయుడు, సర్పంచులు కుంటాల పుల్లయ్య, వెంకటనారాయణరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, సదానంద, సన్నప్పయ్య, హరి, వలంటీర్లు రెడ్డెప్ప, హరి, మహేష్, గాయిత్రి, నందకుమారి, చందన పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలో వలంటీర్లు నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ భాస్కర్, సర్పంచ్‌లు వెంగళరెడ్డి, వెంకటరమణ, నాయకులు చంద్రాయుడు, రంజిత్‌రెడ్డి, సేవేనాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, కిరణ్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక జాతీయ రహదారిపై వలంటీర్లు ఆందోళన చేశారు. పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పవన్ కళ్యాణ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాంభూపాల్‌కు ఫిర్యాదు చేశారు.

కదిరి టౌన్: పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలపై వలంటీర్లు మంగళవారం కదిరిలో నిరసన ర్యాలీలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పాడి పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. పవన్‌కళ్యాణ్‌పై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ మధు, రూరల్ సీఐ సూర్యనారాయణకు వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఫిర్యాదు చేశారు.

ఓడీ చెరువు: పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఓడీ చెరువులో వలంటీర్లు ర్యాలీ, ధర్నా నిర్వహించి ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పోలీసుస్టేషన్‌లో పవన్ కళ్యాణ్‌పై ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు మండల చైర్మన్ లక్ష్మిరెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, సహకార సంఘ అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, సర్పంచులు గోవిందు, జగన్‌మోహన్ చౌదరి, చెన్నారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బాబ్‌జాన్, జానీ పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కితీసుకోవాలని మేడాపురం గ్రామ వలంటీర్లు డిమాండ్ చేశారు. గ్రామ సచివాలయం ఎదుట సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీటీసీలు నాగేశ్వరరెడ్డి, రామాంజనమ్మలతో కలిసి పవన్‌కళ్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు.



ముదిగుబ్బలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం



బత్తలపల్లి: పవన్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

నల్లమాడ: పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ నల్లమాడలో వలంటీర్లు ఉద్యమించారు. వైఎస్సార్ కూడలి నుంచి ర్యాలీగా బస్టాండ్ కూడలికి చేరుకొని అక్కడ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్, పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ నినాదాలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల వలంటీర్లు పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై వలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి పవన్‌కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందించారు. వలంటీర్లు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్... నోరు అదుపులో పెట్టుకో... మహిళలను ఎలా మాట్లాడాలో తెలియదా? అంటూ మండిపడ్డారు.

అమడగూరు: బస్టాండులో మంగళవారం వలంటీర్లు పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజలకు సేవ చేయడానికి పార్టీ పెట్టలేదని, కేవలం స్వార్థం కోసం, ప్యాకేజీల కోసమే పార్టీ పెట్టాడన్నారు.







పవన్‌పై కదిరి సీఐ మధుకు ఫిర్యాదు చేస్తున్న వలంటీర్లు, నల్లమాడ, ఓడీ చెరువులో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న దృశ్యం

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



దేవిరెడ్డి పల్లిలో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సిద్దారెడ్డి

ధర్మవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఒడి పడలేదని, మట్టి రహదారితో ఇబ్బందులు పడుతున్నామని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పదిరోజుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వార్డు ఇన్‌చార్జ్ కోటిరెడ్డి బాలిరెడ్డికి ఎమ్మెల్యే సూచించారు. అనంతరం సుందరయ్యనగర్‌లోని శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించారు. ఉపాధ్యాయుల కొరత ఉందని హెచ్ఎం లక్ష్మీనారాయణరెడ్డి తెలపడంతో ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఉపాధ్యాయులను కేటాయించేలా చూడాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలులో భాగంగా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. వాటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందజేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వార్డు ఇన్‌చార్జ్ కోటిరెడ్డి బాలిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నల్లచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. తలమర్లవాండ్లపల్లి సచివాలయం పరిధిలోని ఉప్పార్లపల్లి, దేవిరెడ్డిపల్లి, డి రమణప్పగారిపల్లి, వి.రమణప్పగారిపల్లి, తేరన్నగారిపల్లి, పెద్దయల్లంపల్లి, వనంవారిపల్లి, గురోజివాండ్లపల్లి, చిన్నపల్లోల్లపల్లి, సంజీవుపల్లి గ్రామాలలో మంగళవారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సీసీరోడ్లు, డ్రైనేజీలు, ఇంటి పట్టాల, విద్యుత్ స్తంభాల కోసం పలువురు ఎమ్మెల్యేకు విన్నవించారు. తక్షణం ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అయితే చంద్రబాబు ఎల్లో మీడియాను అడ్డు పెట్టుకొని ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేపడుతున్నాడని దుయ్యబట్టారు. ఎంపీపీ కె.రమణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, ఎంపీటీసీలు జొన్నా సుజాత, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, జేసీఎస్ కన్వీనర్లు, మాజీ సర్పంచులు, వివిధ శాఖల అధ్యక్షులు, నాయకులు పోలం మాధవరెడ్డి, మంజునాథ, సూర్యశేఖర్‌రెడ్డి, చిన్నపల్లి హరి, ఖాసీం, రామిరెడ్డి, రహంతుల్లా ఖాన్, బావుద్దీన్ ఖాన్, ఖాదర్ బాషా, వెంకట్‌రెడ్డి విజయకుమార్‌రెడ్డి, రాజారెడ్డి, డి.వెంకటరమణ, నరేంద్ర, నాగేళ్ల రమేష్ నాయుడు, గత్తా శ్రీరాములు, రాజేష్ నాయుడు, రఘునాథ్, జీఎం వీరాంజనేయులు, గుత్తా భాస్కర్, వీరనారాయణ, పాపయ్య, మహేష్,బావజాన్, ప్రభాకర్‌రెడ్డి, పోలం సిద్దారెడ్డి, రఘునాథరెడ్డి, మణికంత, రెడ్డెప్ప, ఆకుల శ్రీనివాసులు, ఎం.శంకర్, ఆరీఫ్ ఖాన్, అమర్‌నాథ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కె.చంద్రశేఖర్, గంగులప్ప, మల్లిరెడ్డి, రమణారెడ్డి, గంగరాజు, మహేంద్ర, మహేష్ పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నకే పట్టం కడదాం

ధర్మవరం రూరల్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. కట్టకిందపల్లి, కామిరెడ్డిపల్లిలో మంగళవారం ఆయన జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాటిల్ చెన్నకృష్ణారెడ్డి, సర్పంచ్ సత్యమయ్య, మాజీ ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డితో కలిసి గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ పథకాలను వివరించారు. సమస్యలు తెలుసుకున్నారు. మరోమారు జగనన్నకు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.



సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

సమస్యల పరిష్కారమే లక్ష్యం



సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

ధర్మవరం అర్బన్: వినియోగదారుల సమస్యలు పరిష్కరించడమే విద్యుత్ ప్రత్యేక అదాలత్ లక్ష్యమని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గోపి, చైర్మన్ రామ్మోహన్‌రావు, టెక్నికల్ సభ్యులు అంజనికుమార్ అన్నారు. పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం ప్రత్యేక అదాలత్‌ను నిర్వహించారు. ధర్మవరం పట్టణం, రూరల్ నుంచి ఎనిమిది ఫిర్యాదులు రాగా మూడు సమస్యలను పరిష్కరించారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులతోపాటు ఎంఈఓను సన్మానించిన దృశ్యం

పుట్టపర్తి: పుట్టపర్తి శివాలయం వీధి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులు ప్రమీల, కృష్ణవేణితోపాటు కొత్తగా ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లా వైఎస్సార్‌టీఎఫ్ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి, హెచ్ఎం రజనీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

అమడగూరు: స్థానిక పోలీస్ స్టేషన్‌ను సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ మంగళవారం తనిఖీ చేశారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. రికార్డులు పరిశీలించారు. ఎస్ఐ వెంకటనారాయణ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' పేదలకు శ్రీరామరక్ష





సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ భాగ్యరేఖ, సర్టిఫికెట్లు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

పుట్టపర్తి: జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ అన్నారు. ఆమె మంగళవారం మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి,మారాల, యాదలంకపల్లి సర్పంచులు శ్రీదేవి, సత్యవతితో కలిసి బుక్కపట్నం మండలం మారాల సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ధర్మవరం: పేదల కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పట్టణంలోని బీఎస్ఆర్ మున్సిపల్ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పలు వార్డులకు చెందిన 1113 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మేనేజర్ ఆనంద్, కౌన్సిలర్లు నీలూరు వెంకట్రాముడు, కేతా లోకేష్, ఉషారాణి పాల్గొన్నారు.

తాడిమర్రి: కునుకుంట్లలో మంగళవారం ఈఓపీఆర్డీ కామాక్షి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం ధ్రువపత్రాలు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి రామాంజినేయులు, తహసీల్దార్ నాగరాజు, పీఆర్ ఏఈ రవికుమార్, ఏపీఓ సంజీవరెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, వడ్డి లింగారెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సర్పంచులు కుంటాల పుల్లయ్య, శెట్టిపల్లి వెంకటనారాయణరెడ్డి, సిద్దే ఆదిరెడ్డి, కప్పల అనిల్ పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి



కనగానపల్లి : మాట్లాడుతున్నడీఎల్‌డీఓ శివారెడ్డి

ఎన్పీకుంట:వెలిచలమల సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 677 టోకెన్లు జనరేట్ చేయగా 677 సమస్యలను పరిష్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నరేంద్రకుమార్ సర్పంచ్ వెంకటేశు, వేణుగోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

అమడగూరు: గుండువారిపల్లి గ్రామసచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 661 మందికి సర్టిఫికెట్లను మంజూరు చేశారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, సర్పంచ్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, పాల్గొన్నారు.

నల్లమాడ: రెడ్డిపల్లిలో 1,144 ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. డీఈఓ రంగస్వామి, ఎంపీడీఓ కొండన్న, తహసీల్దార్ దేవేంద్రనాయక్, డిప్యూటీ తహసీల్దార్ కేఎస్ మల్లికార్జున, సర్పంచ్ ప్రసాద్, వైస్ ఎంపీపీ కే. సూర్యనారాయణ, సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, షరీఫ్ పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: కొడపగానిపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శివరంగప్రసాద్, జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ రమణారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ రామాంజులరెడ్డి, ఏడీ సనావుల్లా, ఎంపీడీఓ సిద్దారెడ్డి, సర్పంచ్ అలివేలమ్మ, కేశవరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు రఘునాథరెడ్డి, ఏఓ నటరాజ్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: కొడవండ్లపల్లి, ముక్తాపురం గ్రామాల సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ విజయలక్ష్మి, డీటీ ప్రసన్నకు మార్, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఓడీ చెరువు: మామిళ్లకుంట్లపల్లి సచివాలయంలో 11 రకాల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి రమేష్, తహసీల్దార్ రామనాథరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రెడ్డెప్ప,ఈఓఆర్డీ రాజశేఖర్, సర్పంచులు తొట్లి రంగారెడ్డి, రామచంద్రా రెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మేడాపురం –2 గ్రామ సచివాలయంలో 900 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు తహసీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీఓ గంగావతి, రామకృష్ణ రెడ్డి, నాగేశ్వర రెడ్డి రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనగానపల్లి: కేఎస్ పాళ్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌డీఓ శివారెడ్డి, ఆర్డీఓ తిప్పేనాయక్, ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ అలివేలమ్మ, ఈఓఆర్డీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రామగిరి: మండల కేంద్రంలో సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రయం జరిగింది. డీఎల్‌డీఓ శివారెడ్డి హాజరై ధ్రువీకరణ పత్రాలు అందించారు. తహసీల్దార్ నారాయణస్వామి, జెడ్పీటీసీ నాగార్జున, ఈఓఆర్డీ రాధాకృష్ణ, ఏఓ మురళీక్రిష్ణ, మండల అగ్రిబోర్డ్ చైర్మన్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

నేడు తనకల్లులో గడప గడపకూ..

తనకల్లు: తనకల్లులో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి మంగళవారం తెలిపారు.

నెమలీకల అలంకరణలో వాసవాంబ



ధర్మవరం అర్బన్: పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో మంగళవారం ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌ను నెమలి ఈకలతో అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి పూజలు చేశారు.

శాకాంబరీదేవిగా వాసవీమాత



శాకంబరీదేవీగా అలంకరించిన అమ్మవారు

తాడిమర్రి: ఆషాఢమాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీమాత అమ్మవారు మంగళవారం శాకంబరీ దేవీగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆర్యవైశ్యులు అమ్మవారిని పలు రకాల కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

కదిరి టౌన్:పట్టణంలో కొలువైన కన్యకాపరమేశ్వరిదేవి మంగళవారం శాకంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మృతి



ఎంసీ నరసింహారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి (ఇన్‌సెట్‌లో) ఎంసీ నరసింహారెడ్డి

బత్తలపల్లి: ఈదుల ముష్టూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎంసీ నరసింహారెడ్డి(94) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఎంసీ నరసింహారెడ్డి ధర్మవరం సమితి ప్రెసిడెంటుగానూ, ధర్మవరం మార్కెట్ యార్డు చైర్మన్‌గానూ, 30 సంవత్సరాలు పాటు సర్పంచుగా పనిచేశారు. వ్యవసాయ పొలంలో అంత్యక్రియలు నిర్వహించారు. ధర్మవరం, తాడిపత్రి, పెనుకొండ, అనంతపురం ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణ, అనంత వెంకటరామిరెడ్డి గ్రామానికి చేరుకుని ఎంసీ నరసింహారెడ్డి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ కోటి సుధ, నాయకులు అగ్రహారం ఓబిరెడ్డి, గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, గుర్రం శ్రీనివాసరెడ్డి, బగ్గిరి బయపరెడ్డి, కమతం ఈశ్వరయ్య, జయరామిరెడ్డి, తాడిమర్రి ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, ఆత్మానందరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గంపల రమణారెడ్డి, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు విజయ్‌కుమార్, కరణం సూర్యప్రకాష్‌రావు, సురేంద్రనాయుడు, శ్రీనివాసులు, సీపీఐ నేత కాటమయ్య పాల్గొన్నారు.

అధిక జనాభాతో ప్రగతికి ఆటంకం

బత్తలపల్లి: ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించాలని వైద్యాధికారి గంగిరెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమన్నారు. మేమిద్దరం మాకు ఒకరు అని నిర్ణయించుకోవాలన్నారు. సీహెచ్ఓ రాజశేఖర్ పాల్గొన్నారు.

నల్లమాడ: రెడ్డిపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఘనేనాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటిచాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రామాంజులు పాల్గొన్నారు.

తలుపుల: మండల కేంద్రంలో వైద్యాధికారి మున్వర్‌బాషా ఆధ్వర్యంలో మంగళవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను వివరించారు.

ముదిగుబ్బ: మలకవేమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఎనుములవారిపల్లిలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ నాగేంద్ర నాయక్ పాల్గొన్నారు. జనాభా పెరిగితే ప్రజల అవసరాలు పెరుగుతాయని, అడవులు అంతరించి ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ జ్యోత్స్న, సీహెచ్ఓ నగేష్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.